నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
19 ఫిబ్రవరి 2025
పేజీలు 8

### చేపల ఉత్పత్తి

చేపల ఉత్పత్తిలో భారత్ రెండో స్థానంలో, తొలి స్థానంలో చైనా నిలిచాయి. మొత్తం ప్రపంచ చేపల ఉత్పత్తిలో దేశం వాటా 8%. వీటి ఉత్పత్తిలో ప్రధాన రాష్ట్రాలు- ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, కర్ణాటక.

**జీవ వైద్య వృథా ట్రీట్‌మెంట్ ప్లాంట్:** దేశంలో తొలిసారి ఆటోమేటెడ్ బయో మెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ను న్యూఢిల్లీలో ఏఐఐఎంఎస్ పరిధిలో ప్రారంభించారు. తిరువనంతపురంలోని సీఎస్ఐఆర్-ఎన్ఐఐఎస్‌టీ దీన్ని తయారు చేసింది.

# పంచవర్ష ప్రణాళికలకు అనుమతినిచ్చే అత్యున్నత సంస్థ ఏది?




**1. సమ్మిళిత వృద్ధిని సాధించడానికి కింది ఏ అంశాలను చేర్చాలి?**
ఎ. అవసరమైనపుడు మాత్రమే స్వల్పకాలిక చర్యలను చేపట్టాలి
బి. లింగ సమానత్వం
సి. ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబడిన తరగతుల సర్వతోముఖాభివృద్ధి
డి. సామాజిక అవస్థాపనాభివృద్ధి
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) బి, సి 4) సి, డి

**2. పన్నెండో ప్రణాళిక దృక్పథ పత్రం ప్రకారం వెనుకబడిన పట్టణాలు, సమ్మిళిత వృద్ధిలో భాగం కాలేదు. ఎందుకు?**
1) ప్రోత్సాహం లేకపోవడం
2) పనిచేసే వయసు గల ప్రజలు ఎక్కువ లేకపోవడం
3) జనాభా లేకపోవడం
4) అవస్థాపనా సౌకర్యాలు లేకపోవడం

**3. పంచవర్ష ప్రణాళికలు, ప్రధాన లక్ష్యాలను జతపర్చండి?**
ఎ. 11 1. భారీ పరిశ్రమల అభివృద్ధి
బి. 8 2. పేదరిక నిర్మూలన
సి. 5 3. సమ్మిళిత వృద్ధి
డి. 2 4. మానవ వనరుల అభివృద్ధి
1) ఎ-3, బి-2, సి-1, డి-4
2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-3, బి-2, సి-4, డి-1
4) ఎ-3, బి-4, సి-2, డి-1

**4. ఎనిమిదో పంచవర్ష ప్రణాళికకు సంబంధించి సరైనది?**
1) అటవీ ప్రాంత విస్తరణ అంశాలను ఉపేక్షించింది
2) దేశంలో అటవీ ప్రాంత విస్తరణ అనేది అంత ప్రధానమైన అంశం కాదని తెలిపింది
3) అటవీ ప్రాంత విస్తరణ పథకాల అమలును ప్రశంసించింది
4) అటవీ ప్రాంత విస్తరణ పథకాల్లో కొన్ని లోపాలను ఎత్తి చూపింది

**5. హిందూ వృద్ధి రేటుకు సంబంధించినవి ఏవి?**
ఎ. వ్యవసాయ వృద్ధి రేటు
బి. స్థూల దేశీయోత్పత్తి వృద్ధి రేటు
సి. సగటున సాలీనా వృద్ధి రేటు సుమారు 3.5 శాతాన్ని సాధించడం
డి. స్థూల మూలధన కల్పన వృద్ధి రేటు
1) సి, డి 2) ఎ, డి
3) ఎ, బి 4) బి, సి

**6. అమర్త్యసేన్ ఏ అంశంపై అర్థశాస్త్రంలో నోబెల్ పొందాడు?**
1) భారత ఆర్థిక వ్యవస్థ
2) పారిశ్రామిక అర్థశాస్త్రం
3) అంతర్జాతీయ అర్థశాస్త్రం
4) సంక్షేమ అర్థశాస్త్రం

**7. ఆర్థిక ప్రణాళికీకరణ లక్షణంగా ఏ ఆర్థిక వ్యవస్థ గుర్తించబడుతుంది?**
1) సామ్యవాద ఆర్థిక వ్యవస్థ
2) పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ
3) పరిమిత (క్లోజ్‌డ్) ఆర్థిక వ్యవస్థ
4) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ

**8. కింది వాటిలో సరైనవి గుర్తించండి?**
ఎ. రెండో పంచవర్ష ప్రణాళిక- 1956-61
బి. మూడో పంచవర్ష ప్రణాళిక- 1961-66
సి. నాలుగో పంచవర్ష ప్రణాళిక- 1966-71
డి. మొదటి పంచవర్ష ప్రణాళిక- 1951-56
1) ఎ, సి, డి 2) ఎ, బి, డి
3) ఎ, బి, సి 4) బి, సి, డి

**9. అన్ని అభివృద్ధి ప్రయత్నాల్లో మానవాభివృద్ధిని కీలకంగా భావించి ఏ పంచవర్ష ప్రణాళిక మానవాభివృద్ధి లక్ష్యాన్ని సాధించాలని నిర్ణయించింది?**
1) 7 2) 8 3) 5 4) 6

**10. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో సగటున అత్యధికంగా 8 శాతానికి పైగా వృద్ధిరేటు సాధించింది?**
1) 10 2) 11 3) 7 4) 8

**11. పంచవర్ష ప్రణాళికలు, ప్రధాన లక్ష్యాలను జతపర్చండి?**
ఎ. 1 1. వ్యవసాయ రంగం
బి. 2 2. పారిశ్రామిక రంగం
సి. 11 3. సమ్మిళిత వృద్ధి
డి. 4 4. స్థిరత్వంతో కూడిన వృద్ధి
1) ఎ-2, బి-3, సి-4, డి-1
2) ఎ-3, బి-4, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-3, బి-1, సి-4, డి-2

**12. ఐదో పంచవర్ష ప్రణాళిక సాధించాల్సిన ప్రధాన ఉద్దేశాలు ఏవి?**
1) సమ్మిళిత వృద్ధి, జీవన ప్రమాణాల పెంపు
2) పేదరిక నిర్మూలన, స్వయం సమృద్ధి సాధన
3) స్థిరత్వం, వృద్ధి
4) సామాజిక న్యాయంతో కూడిన వృద్ధి, సమానత్వం

**13. 11వ ప్రణాళిక (2007-12)లో ఆశించిన (లక్ష్యంగా పెట్టుకున్న), వాస్తవంగా సాధించిన వృద్ధిరేట్లు ఏవి?**
1) 9 శాతం, 5 శాతం
2) 9 శాతం, 7.6 శాతం
3) 5 శాతం, 5.5 శాతం
4) 7 శాతం, 9 శాతం

**14. అర్థశాస్త్రంలో ఎవరు అభివృద్ధి చెందుతున్న దేశాల కోసం మొదటగా నిరంతర ప్రణాళికను బలపరిచారు?**
1) పీసీ మహలనోబిస్
2) పీఆర్ బ్రహ్మానంద
3) అమర్త్యసేన్ 4) గున్నార్ మిర్డాల్

**15. బడ్జెట్ లోటు, ద్రవ్యోల్బణం, మాంద్యం రుణ భారం మొదలైన వాటి వల్ల ఏర్పడిన ఆర్థిక సంక్షోభాన్ని దేశం ఎదుర్కొన్న సమయంలో ఏ పంచవర్ష ప్రణాళికను ఆమోదించారు?**
1) 8 2) 9 3) 4 4) 6

**16. ప్రణాళికా సంఘానికి ఎక్స్ అఫీషియో చైర్ పర్సన్ (అధ్యక్షులు) ఎవరు?**
1) లోక్‌సభ స్పీకర్
2) ఆర్‌బీఐ గవర్నర్
3) కేంద్ర ఆర్థిక మంత్రి
4) ప్రధాన మంత్రి

**17. నీతి ఆయోగ్ పదంలో నీతి అంటే ఏమిటి?**
1) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇండియా
2) నేషనల్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ఆఫ్ ఇండియా
3) నేషనల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూషన్
4) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా

**18. 15 నుంచి 20 లేదా 25 సంవత్సరాల కాల పరిమితిలో సాధించాల్సిన లక్ష్యాలను నిర్ణయించుకుని, ప్రణాళికలో కొనసాగింపు ఉండేటట్లు చేసే ప్రణాళికను ఏమంటారు?**
1) అధీకృత ప్రణాళిక
2) దీర్ఘదర్శి ప్రణాళి
3) కేంద్రీకృత ప్రణాళిక
4) ప్రజాస్వామిక ప్రణాళిక

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-4, | 3-4, | 5-4, |
| 6-4, | 7-1, | 8-2, | 9-2, |
| 10-2, | 11-3, | 12-2, | 13-2, |
| 14-4, | 15-1, | 16-4, | 17-4, |
| 18-2. | | | |

**1. ప్రణాళిక సంఘం ఒక ....**
1) రాజ్యాంగబద్ధ వ్యవస్థ
2) చట్టబద్ధమైన వ్యవస్థ
3) చట్టబద్ధం కాని వ్యవస్థ
4) కేంద్ర ప్రభుత్వ శాఖ

**2. ప్రణాళికా సంఘం ఎక్స్ అఫీషియో సభ్యుడు ఎవరు?**
1) రాష్ట్రపతి 2) ప్రధాన మంత్రి
3) ప్రణాళిక మంత్రి 4) ఆర్‌బీఐ గవర్నర్

**3. ప్రణాళిక సంఘాన్ని దేని ద్వారా స్థాపించారు?**
1) రాజ్యాంగం
2) పార్లమెంట్ చట్టం
3) కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వు
4) సుప్రీంకోర్టు ఉత్తర్వు

**4. ప్రణాళికా సంఘాన్ని ఏర్పాటు చేసిన సంవత్సరం?**
1) 1949 2) 1950
3) 1952 4) 1951

**5. ప్రణాళికా సంఘం ఉద్యోగ రీత్యా అధ్యక్షుడు ఎవరు?**
1) రాష్ట్రపతి 2) ప్రధాన మంత్రి
3) ఆర్థిక మంత్రి
4) ఆంతరంగిక వ్యవహారాల మంత్రి

**6. ఏ సందర్భంలో దేశం న్యాయంతో వృద్ధిని సాధించడానికి ప్రణాళిక రచనను చేపట్టింది?**
1) పాకిస్థాన్ నుంచి లక్షల మంది కాందిశీకులు వచ్చినపుడు
2) 1950లో దేశాన్ని సార్వభౌమ, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశంగా ప్రకటించినపుడు
3) వ్యవసాయ ఉత్పత్తి వృద్ధి తగ్గినపుడు
4) భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినపుడు

**7. మొదటిసారి భారతదేశానికి ఆర్థిక ప్రణాళికల అవసరాన్ని పేర్కొన్న వ్యక్తి?**
1) మోక్షగుండం విశ్వేశ్వరయ్య
2) శ్రీమన్నారాయణ్ అగర్వాల్
3) జవహర్‌లాల్ నెహ్రూ
4) జయప్రకాశ్ నారాయణ్

**8. జాతీయాభివృద్ధి సంస్థను ఎప్పుడు నెలకొల్పారు?**
1) 1950 2) 1952
3) 1951 4) 1956

**9. జాతీయాభివృద్ధి మండలి సభ్యత్వానికి సంబంధించి వాస్తవం కానిది?**
1) అందులో కొందరు క్యాబినెట్ మంత్రులు సభ్యులు
2) ముఖ్యమంత్రులందరూ అందులో సభ్యులు
3) ప్రణాళికా సంఘం సభ్యులందరూ అందులో సభ్యులు
4) కేంద్ర పాలిత ప్రాంతాల అడ్మినిస్ట్రేషన్ అందరూ అందులో సభ్యులు

**10. మొదటి పంచవర్ష ప్రణాళిక ప్రారంభమైన తేదీ?**
1) 1947, ఆగస్టు 15
2) 1951, ఏప్రిల్ 1
3) 1952, అక్టోబర్ 2
4) 1950, జనవరి 26

**11. దేశంలో పంచవర్ష ప్రణాళికలకు అనుమతి నిచ్చే అత్యున్నత సంస్థ ఏది?**
1) కేంద్ర మంత్రి మండలి
2) పార్లమెంట్ 3) ప్లానింగ్ కమిషన్
4) నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్

**12. సమాజ వికాస పథకాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?**
1) 1952 2) 1975
3) 1960 4) 1980

**13. మొదటి పంచవర్ష ప్రణాళికలో ఆహార ధాన్యాల ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రధాన కారణం?**
1) ఎరువుల వినియోగం పెరగడం
2) అనుకూల రుతుపవనాలు
3) నీటి పారుదల సౌకర్యాలు కల్పించడం
4) సామాజిక అభివృద్ధి ప్రాజెక్ట్

**14. 2, 3 పంచవర్ష ప్రణాళికలకు ఏ వృద్ధి నమూనా ఆధారమైనది?**
1) హరోడ్ డోమర్ వృద్ధి నమూనా
2) మహలనోబిస్ నమూనా
3) మానే, రుద్రల 30 రంగాల నమూనా
4) కాల్డర్ వృద్ధి నమూనా

**15. మహలనోబిస్ అభివృద్ధి వ్యూహం నొక్కి చెప్పింది దేనిపైన?**
1) భారీ పరిశ్రమల వృద్ధి
2) దారిద్ర్య నిర్మూలన
3) చిన్నతరహా రంగం వృద్ధి
4) వ్యవసాయ రంగం వృద్ధి

**16. అభివృద్ధి కోసం భారీ పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టాలని భావించిన అభివృద్ధి సిద్ధాంతం?**
1) క్రిటికల్ మినిమం ఎఫర్ట్
2) బిగ్ పుష్ 3) అసంతులిత వృద్ధి
4) సంతులిత వృద్ధి

**17. సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకం ఏ కాలంలో ప్రవేశ పెట్టారు?**
1) 1వ ప్రణాళిక 2) 5వ ప్రణాళిక
3) 2వ ప్రణాళిక 4) 7వ ప్రణాళిక

**18. రెండో ప్రణాళిక కాలంలో ప్రభుత్వరంగంలో స్థాపించిన ఉక్కు కర్మాగారం కానిది?**
1) బొకారో 2) భిలాయ్
3) దుర్గాపూర్ 4) రూర్కెలా

**19. ఏ జత సరైనది కాదు?**
1) 1వ ప్రణాళిక (1951-56)
2) 6వ ప్రణాళిక (1980-85)
3) 3వ ప్రణాళిక (1966-71)
4) 10వ ప్రణాళిక (2007-12)

**20. జాతీయ రక్షణ నిధిని ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
1) 1954 2) 1962
3) 1973 4) 1980

**21. మూడు వార్షిక ప్రణాళికలు?**
1) 2వ ప్రణాళిక తర్వాత
2) 3వ ప్రణాళిక తర్వాత
3) 4వ ప్రణాళిక తర్వాత
4) 5వ ప్రణాళిక తర్వాత

**22. ప్రణాళిక విరామం ఉన్న కాలం?**
1) 1966-69 2) 1989-92
3) 1956-59 4) 1, 2, 3

**23. ఏ కాలంలో 'హరిత విప్లవం'ను వ్యక్తపరచారు?**
1) 2వ పంచవర్ష ప్రణాళిక
2) 3వ పంచవర్ష ప్రణాళిక
3) 1966-67 వార్షిక ప్రణాళిక
4) 4వ పంచవర్ష ప్రణాళిక

**24. లీడ్ బ్యాంక్ పథకం పరిచయం అయినది?**
1) 3వ ప్రణాళిక 2) 4వ ప్రణాళిక
3) 2వ ప్రణాళిక 4) 5వ ప్రణాళిక

**25. 4వ పంచవర్ష ప్రణాళిక ఏ ప్రణాళిక తర్వాత అమల్లోకి వచ్చింది?**
1) 3
2) 1వ వార్షిక ప్రణాళిక
3) 3 సంంత్సరాల ప్రణాళిక విరామం
4) భారత్-చైనా యుద్ధం 1962

**26. 4వ పంచవర్ష ప్రణాళిక కాలం?**
1) 1969-74 2) 1968-73
3) 1967-72 4) 1966-71

**27. ఏ ప్రణాళికా కాలంలో గాడ్గిల్ విధానాన్ని రూపొందించారు?**
1) 4 2) 3 3) 5 4) 2

**28. దేశంలో అమలైన పంచవర్ష ప్రణాళికల్లో దారిద్ర్య నిర్మూలన, ఆర్థిక స్వావలంబన సాధించడమనే రెండు లక్ష్యాలను కలిగి ఉన్న ప్రణాళిక ఏది?**
1) 2 2) 4 3) 3 4) 5

**29. కనీస అవసరాల పథకం ఏ ప్రణాళిక కాలంలో ప్రవేశ పెట్టారు?**
1) 4 2) 6 3) 5 4) 7

**30. నిర్దేశించే సంవత్సరం కంటే ఒక సంవత్సరం ముందుగానే రద్దయిన ప్రణాళిక ఏది?**
1) 1 2) 4 3) 5 4) 6

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1-3, | 2-3, | 3-3, | 4-2, | 5-2, |
| 6-2, | 7-1, | 8-2, | 9-4, | 10-2, |
| 11-4, | 12-1, | 13-2, | 14-2, | 15-1, |
| 16-2, | 17-3, | 18-1, | 19-3, | 20-2, |
| 21-2, | 22-1, | 23-3, | 24-2, | 25-3, |
| 26-1, | 27-1, | 28-4, | 29-3, | 30-3. |

**పన్నాల శ్రవణ్ కుమార్**
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

